## ◀కొత్త రచయితలు

# ఇందిర

ఆమె మీ అందరికీ ఓ స్త్రీ మాత్రమే.

కాని నాకు ఆమె ఓ దేవత.

ఆమెకు జన్మనిచ్చిన తలిదండ్రులకు నేనెంతో ఋణపడి వున్నాను. అది మాటల్లో చెప్పలేను.

ఆమె ఆ రోజు పరిచయం కాకపోతే ఈ రోజు ఇలా బ్రహ్మచారిగా వుండేవాడ్ని కాదు.

## లవ్ స్టోరీ
## ప్రేమ
## ఇది నా కథ



ఆ రోజులు ఇప్పటికీ కళ్ళముందు జరిగినట్టు అనిపిస్తుంది. అవి ఇంటర్ పూర్తిచేసి డిగ్రీలో చేరిన మొదటి రోజులు! కాలేజీ తెరిచి వారం రోజులు అవుతూంది. ఎలాంటి గొడవలూలేకుండా మామూలుగా జరిగిపోతున్నాయి.

ఆ రోజున క్లాసులో మేడమ్ గారు కెమిస్ట్రీ చెబుతున్నారు. చాలా సేపటి నుంచి పక్కన వున్న ఫ్రెండ్ ఏదో చెప్పాలని ట్రై చేస్తున్నాడు. వాడు చెప్పబోయే విషయం ఏమై వుంటుందో నాకు అర్థం కావటం లేదు. నా పరిస్థితిని అర్థం చేసుకుని వాడు నోట్ బుక్‌లో ఏదో రాసి నాకు యిచ్చాడు. అందులో ఈ విధంగా వుంది - ''అభిరామ్! మన క్లాసులో ఎవరో కొత్తగా 'ఒంకిణి' చేరింది. వెనుక లలిత పక్కన కూర్చొని వుంది చూడు'' అని వుంది.

నేను ఒక్కసారి వెనుకకు తిరిగి చూశాను. అంతే! ఇక ముందుకు తిరగలేదు. ఎంత సేపు చూశానో నాకే తెలియదు. మల్లెపూల వంటి తెల్లని పంజాబీ డ్రస్‌లో, ఆకాశంలోని చంద్రుని కన్నా ఎక్కువ కాంతితో మెరుస్తూంది. ఇంద్ర ధనుస్సులా ఒంపులు తిరిగిన కనుబొమ వాటి కింద చీకటిని నింపుకున్న చక్కని చిక్కని కను రెప్పలు. అలా ఆమెను ఎంత సేపు చూశానో నాకే తెలియదు. ఈ లోపు తన కర్తవ్యంగా బెల్ గణగణ మోగింది. అప్పటికి ఈ లోకంలోకి వచ్చాను. స్టూడెంట్స్ అందరూ ఒక్కొక్కరూ నన్ను దాటి పోతున్నారు. ఆమె కూడా నన్ను దాటి పోతూ ఓ చక్కటి చిరునవ్వు నవ్వి వెళ్ళిపోయింది. ఆ చిరునవ్వు ఇప్పటికీ గుర్తుంది. ఒక నిర్ధారణకు వచ్చాను-''పెళ్ళి అనేది చేసుకుంటే ఈమెనే చేసుకోవాలి. లేకపోతే జీవితాంతం బ్రహ్మచారిగా మిగిలిపోవాలని.

రూమ్‌కి చేరుకున్న తరువాత ఆమె గురించే పదే పదే ఆలోచిస్తూ వుండటం గమనించిన నా ఫ్రెండ్స్ నా పరిస్థితిని అర్థం చేసుకొని ఇక ఒకటే గలటా-ఏమనో తెలుసా? ''మా వదిన పేరు ఏమిటో చెబుతావా? లేదా?''అని అరవటం మొదలు పెట్టారు. కాని నాకు తెలీదు. ఎలాగైనా తెలుసుకోవాలని నిశ్చయించుకున్నాను. లలితను అడిగితే చెపుతుంది. కాని నాకు ఇష్టం లేదు. నా ప్రేయసి పేరు నేనే కనుక్కోవాలి. ఎలా! ఎలా! ఆలోచిస్తూ అలాగే నిద్రపోయాను. కళ్ళు తెరిచే సరికి తెల్లవారి చాలా సేపయినట్టు వుంది. త్వర త్వరగా పన్లు పూర్తి చేసుకుని నీట్‌గా డ్రస్ చేసుకుని ముందుగానే కాలేజీకి వెళ్ళి ఒక చెట్టు క్రింద కూర్చున్నాను. ఏదో ఆలోచిస్తూ అప్రయత్నంగా పక్కకు చూశాను. స్నఫ్ కలర్ పంజాబీ డ్రస్‌లో భూలోకానికి దిగి వస్తున్న అప్సరసలా ఆమె-నా వైపే వస్తూవున్నట్లుగా అనిపించింది. కాని నేను గమనించలేదు నా వెనుక వాళ్ళ ఫ్రెండ్స్ వున్నారని. వారిలో ఒకరు ''ఇందిరా'' అని పిలిచారు. ఆమె ప్రతిగా ''వస్తున్నా'' అనడం నిమిషంలో జరిగిపోయింది. అప్పుడు తెలిసింది ఆమె పేరు ఇందిర అని.

క్లాస్ రూంలో కెళ్ళి కూర్చున్నాను. అందరూ నా ముందుగానే వెళుతున్నారు. ఆమె కూడా

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

క్లాస్ రూంలోకి అడుగు పెట్టింది. నన్ను దాటి వెళ్ళిపోయింది. లెక్చరర్ వచ్చి ఏదో చెబుతున్నారు. నాకు అర్థం కావడం లేదు. క్లాసులో వుండటం ఇష్టం లేక సగం క్లాసులోనే లేచి వచ్చేశాను. అందరూ నా వైపే ఆశ్చర్యంగా చూస్తున్నా పట్టించుకోలేదు. అలా ఎన్నో రోజులు గడిచి పోయాయి. ఒక రోజు క్లాస్ నుండి వచ్చేసి రూంలో పడుకొని ఆలోచిస్తున్నాను. ఎంతసేపు గడచిందో నాకే తెలియదు. చివరకు లెటరు రాయాలని నిర్ధారించుకున్నాను.

డియర్ ఇందిర!

నిన్ను ఇలా సంబోధించినందుకు కోపంగా వుందా? ఎప్పటి నుంచో నీతో ఒక మాట చెప్పాలనుకుంటున్నాను. నువ్వు నాకు నచ్చావు అని ఒక్క మాటలో చెబితే ఆ అనుభూతిని హత్య చేసినట్లే అవుతుంది. నిన్ను ప్రతి రోజూ కాలేజీలో గమనిస్తూనే వున్నాను. నీతో మాట్లాడటానికి నాకు అవకాశం దొరకటం లేదు. అందువల్ల ఈ లెటరు రాస్తున్నాను. నా ప్రేమను వ్యక్తం చేయటానికి పదాలు దొరకటం లేదు. నిన్ను చూస్తూ అలానే వుండిపోవాలని నా మనసులో ఆశ మొలకెత్తి అది స్థిరంగా వుండిపోయింది. ఈ జన్మకు నిన్ను చేరకుండానే ఈ ప్రాణం ఇలాగే పోతుందేమో అన్న భయంతో లెటరు రాస్తున్నాను. నువ్వు ఒప్పుకుంటే అగ్ని సాక్షిగా వివాహం చేసుకుంటాను. నిన్ను తప్ప ఈ జన్మకి వేరొక స్త్రీని జీవిత భాగస్వామిగా స్వీకరించలేను. జీవితాంతం బ్రహ్మచారిగానే మిగిలి పోతాను. అనుగ్రహిస్తావో, ఆగ్రహిస్తావో— నీ ఇష్టంపై నా జీవితం ఆధారపడి వుంటుంది. నీ సమాధానం కోసం నా రెండు కళ్ళనీ వెయ్యి కళ్ళుగా చేసుకొని ఎదురు చూస్తూ వుంటాను.

ఇట్లు

సంతకం చేశాను

లెటరు పోస్టు చేసి వచ్చాను. కాలేజీకి వెళ్ళ బుద్ధి కాలేదు. ఆ రోజంతా ఆమె గురించే ఆలోచిస్తూ గడిపాను. మరుసటి రోజు ఉదయాన్నే లేచి నీట్‌గా డ్రస్ చేసికొని రోజుకన్నా ముందుగానే కాలేజీకి వెళ్ళాను. అప్పటికే ఆమె వచ్చినట్టు వుంది. గులాబీ రంగు పమిటలో ముద్దొస్తున్నట్టు వున్నది. వెనుక బెంచీలో కూర్చొని వుంది. మనస్ఫూర్తిగా ఆమె వైపు చూసి బెంచీలో కూర్చున్నాను. చివరి క్లాస్ వరకు ఓపిగ్గా కూర్చున్నాను. ఆ విధంగా చివరి క్లాస్ వరకు కూర్చోవటం ఇదే మొదటిసారి కాబట్టి కాస్త ఇబ్బందిగానే ఫీలయ్యాను. అయినా తప్పలేదు. 'అందరూ బయటికి వెళ్ళండి' అన్నట్లుగా లాంగ్ బెల్ మోగింది. వరుస క్రమంలో ఒక్కొక్కరు మాత్రమే వెళుతున్నారు. చివరిగా ఆమె వచ్చి ''ఏమండీ మీతో మాట్లాడాలి అలా గార్డెన్ వరకు వస్తారా'' అని వెళ్ళిపోయింది.

అంతే! ఇక ఆనందం పట్టలేక బుక్స్ కూడా తీసుకోకుండా అక్కడే వదిలేసి గార్డెన్ వైపు నడిచాను. చుట్టుపక్కల చూశాను. చివరికి గులాబీ చెట్ల వద్ద కూర్చొని వుంది. ఆ ప్రదేశంలో ఆమెను చూస్తూ వుంటే చాలా ముద్దు వస్తుంది. అలా వెళ్ళి నిలబడ్డాను. లోపల భయంగా వున్నా పైకి మాత్రం ధైర్యంగానే వున్నాను. అప్పుడు నాతో మాట్లాడింది—

''ఏమండీ!

మేము కొత్తగా ఇక్కడకు ట్రాన్స్‌ఫర్ మీద వచ్చాము. మీరు రాసిన లెటరు పోస్టు ద్వారా నాకు చేరింది. మీ లెటరు పూర్తిగా చదివాను. నా గురించి పూర్తిగా వివరాలు తెలియక అలా రాశారు. ఎందుకంటే వచ్చే నెలలో నా పెళ్ళి నిశ్చయమైంది'' అని చెప్పింది. అంతే! సముద్రాలు అన్నీ ఏకమైనట్టు అగ్ని పర్వతాలు అన్నీ పేలినట్టు, చెట్లు అన్నీ విరిగి పడినట్టు అయింది. అసలు నేను ఏం వింటున్నాను అన్నది నాకు అర్థం కాలేదు. ఇంతలోనే ''ఏంటి చెప్పేది వింటున్నారా?'' అన్న మాట వినగానే ఈ లోకంలోకి వచ్చాను. అప్పుడు మళ్ళీ చెప్పటం మొదలు పెట్టింది ఆమె. ''మా అత్తయ్య కొడుకు పోలీస్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని ఈ వారంలో రావచ్చు. అతను వచ్చిన వెంటనే నాకు పెళ్ళి జరిగి పోతుంది. వాళ్ళ అమ్మ, నాన్నగారు చిన్నతనంలో యాక్సిడెంట్‌లో చనిపోయారు. మా నాన్నగారు పెంచి పెద్ద చేసి ఇంతవాడ్ని చేశారు. అందుకే అతనికిచ్చి నాకు వివాహం చేస్తున్నారు. కాబట్టి దయచేసి ఇంకెప్పుడూ ఇలాంటి లెటర్లు రాయవద్దు'' అని ఆమె అక్కడి నుండి వెళ్ళిపోయింది.

అప్పటి నుంచి ఈ రోజు వరకు ఆమె ఎక్కడ వుందో, ఏమి చేస్తుందో కూడా తెలియదు. జీవితంలో ఎప్పుడైనా కనిపించక పోతుందా అనే ఆశతో శవంలా బ్రతుకు సాగిస్తున్నాను.

ఇది నా కథ – ఓ యథార్థ కథ!


రచయిత చిరునామా:

షేక్ అమీర్ జాన్,

మోహన్ టాకీసు వెనుక,

కందుకూరు - 523 105

ప్రకాశం జిల్లా





## గీతా

''ఐ లైక్ యూ వెరీమచ్'' అన్నాడు మారుతి మొదటి రాత్రి గీతతో.

''నాకు ఇంగ్లీష్ రాదు'' అంది సిగ్గు పడుతూ.

''నిన్నిలా కౌగిలించుకుని రాకెట్‌లో చంద్రమండలానికి ఎగరేసుకు పోవాలనుంది'' అన్నాడు మారుతి మళ్ళీ.

''నాకు సైన్సు రాదు'' అంది గీత.

''ఏమిటిది? నేనంటే ఇష్టంలేదా? గతంలో ఎందర్ని ప్రేమించావ్'' కోపంగా అడిగాడు మారుతి.

''నాకు లెక్కలు రావు'' అంది నవ్వుతూ గీత.

— జి.అజిత్‌కుమార్ గరిడేపల్లి

## నన్ను కాదు

''మన ప్రేమ విషయం విని మా నాన్న మండిపడ్డాడు. ఆయన చూసిన సంబంధం చేసుకోకపోతే చంపుతానన్నాడు జ్యోతీ!'' విచారంగా చెప్పాడు మారుతి.

''మా నాన్న కూడా అదే మాటన్నాడు''

''మన సమస్య తీరిందన్న మాట'' సంతోషంగా అన్నాడు మారుతి.

''కాని మా నాన్న చంపుతా అన్నది నన్ను కాదు, నిన్ను.''

గుండా అవినాష్,

గరిడేపల్లి

## డబుల్ డెక్కర్

అప్పుడే పార్కులోకి నడిచి వచ్చారు ప్రేమికులు.

''డియర్ సుజా! మనం ఎక్కడికైనా లేచి పోదామా?''

''ఇప్పుడేగా వచ్చింది. అప్పుడే లేచి పోవడమేమిటి?''

— వి.శేఖర్, కంబదూరు